# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 18 మార్చి, 2024 | పేజీలు : 4





నూతన పాఠశాల కట్టాలని తల్లిదండ్రుల విన్నపం 2


# సిఆర్ఆర్ నిధులు రూ.79.57కోట్లతో రోడ్లు బ్రిడ్జిల నిర్మాణం

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌: సిఆర్ఆర్ నిధులు రూ.79.57 కోట్లతో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో పంచాయతీరాజ్ బీటీ రోడ్లు, కల్వర్టులు, లింకు రోడ్లు, సిసిరోడ్డు నిర్మాణాలకు అనుమతులు మంజూరు అయినట్లు రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి ఉత్తమ్ కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం రూ.3.50 కోట్లతో కల్మల్‌చెర్వు,దిర్శించర్ల వరకు,రూ.2.80 కోట్లతో కల్మల్‌చెర్వు నుండి గానుబండ వరకు, రూ. 84లక్షలతో హనుమంతుల గూడెం నుండి సోమ్లాతండా వరకు, రూ.3.50 కోట్లతో కల్మల్‌చెర్వు నుండి బొత్తలపాలెం వరకు,రూ. 4.20కోట్లతో కల్మల్‌చెర్వు నుండి పాలకవీడు సబ్‌స్టేషన్ వరకు, రూ.3.50కోట్లతో గానుగబండ నుండి హనుమంతుల గూడెం వరకు, రూ.1.40కోట్లతో గానుగబండ నుండి పరెడ్డి గూడెం వరకు, రూ.50లక్షలతో పొనుగోడులో,రూ.70లక్షలతో మల్లయ్యగూడెంలో, రూ.1.80కోట్లతో మూసిఒడ్డుసింగారం నుండి రోళ్ళవారిగూడెం వరకు,రూ.1.00 కోటితో రాఘవాపురం నుండి అలింగాపురం వరకు, రూ.75 లక్షలతో కరక్కాయలగూడెం నుండి సుబ్బువానిగూడెం, రూ.60లక్షలతో పాచ్యాతండా నుండి కప్పలకుంట తండా వరకు, రూ.69 లక్షలతో అల్లీపురంలో, రూ.95లక్షలతో అనుమలగూడెం నుండి కాచవారిగూడెం వరకు, రూ.60లక్షలతో అనుమలగూడెం నుండి మఠంపల్లి వరకు, రూ.2.31కోట్లతో వేపలసింగారం నుండి కందిబండ వరకు, రూ.35లక్షలతో మేళ్లచెర్వులో, రూ.2.74కోట్లతో నక్కగూడెం నుండి కొత్తూరు వరకు, రూ.97లక్షలతో నక్కగూడెం నుండి చింత్రియాల ఆర్ఆర్ సెంటర్ వరకు, రూ.3.64 కోట్లతో నేరేడుచర్ల, దాచారం, చిలేపల్లి,సోమారంల మధ్య,రూ.2.45కోట్లతో బూర్గులతండా నుండి సోమారం వరకు, రూ.2.30కోట్లతో, కల్లూరి నుండి మేడారం వరకు,రూ.50లక్షలతో రోళ్లవారిగూడెం నుండి కోటాయిగూడెం వరకు, రూ.2.10కోట్లతో నేరేడుచర్ల నుండి కోదండరామాపురం వరకు, రూ.2.75కోట్లతో బక్కయ్యగూడెం నుండి గడ్డిపల్లి వరకు, రూ.2.80 కోట్లతో నేరేడుచర్ల నుండి చింతకుంట వరకు,రూ.1.07 కోట్లతో మిర్యాలగూడ హుజూర్‌నగర్ రోడ్డు నుండి నేరేడుచర్ల జాన్‌పహడ్ వరకు, రూ.70లక్షలతో దాచారం నుండి శ్రీరాంనగర్ వరకు, రూ.1.25 కోట్లతో దాచారం నుండి నారయ్యగూడెం వరకు, రూ.2.20కోట్లతో లక్కవరం నుండి మగ్ధూంనగర్ వరకు రోడ్లు నిర్మించేందుకు సిఆర్ఆర్ నిధులు మంజూరు అయ్యాయి అన్నారు. రూ.1.50కోట్లతో గణపవరం, కాపుగల్లు సబ్ స్టేషన్ రోడ్డుపై, రూ.1.50 కోట్లతో సీతారామ తండా, బూరుగడ్డ రోడ్డుపై, రూ.1.50కోట్లతో బేతవోలు, ఆచార్యులగూడెం రోడ్డుపై, రూ.1.20 కోట్లతో నారాయణపురం, తొగర్రాయి రోడ్డుపై, రూ.1.70కోట్లతో దుబ్బ నర్సింహులగూడెం,నేరడువాయి రోడ్డుపై, రూ.1.00 కోటితో చీదెళ్ల రోడ్డుపై, రూ.1.50కోట్లతో మాధవరం, భక్తాలాపురం రోడ్డుపై, రూ.1.00 కోటితో మునగాల,తాడ్వాయి రోడ్డుపై, రూ.30లక్షలతో కరక్కాయలగూడెం,బూరుగడ్డరోడ్డుపై, రూ.1.00 కోటితో కరక్కాయలగూడెం అయ్యప్పగుడి వద్ద, రూ.20లక్షలతో మ(్రి)గూడెం వాగుపై బ్రిడ్జిలను నిర్మించేందుకు నిధులు మంజూరు అయ్యాయి అన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**కలెక్టర్ ఎస్ వెంకట్రావ్**



ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్‌: జిల్లాలో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో కోడ్ అమలులో ఉన్నందున జిల్లా అధికారులు ఎన్నికల విధుల్లో ఉన్నందున సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఇట్టి విషయాన్ని గ్రహించి సహకరించవలసిందిగా ఒక ప్రకటనలో తెలిపారు.

# పరీక్షా కేంద్రాల ఇబ్బందులకు హెల్ప్‌డెస్క్



ప్రజాపక్షం/కోదాడః పట్టణంలో పదవతరగతి పరీక్ష కేంద్రాల వివరాలను చిరునామాను తెలుసుకోవడంలో ఇబ్బందుల పరిష్కారానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందేహాలు ఉన్న విద్యార్థులు, తల్లిదండ్రులు 9948267892 అనే నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. పరీక్షలు ముగిసే వరకు ఈ హెల్ప్ డెస్క్‌లో అధికారులు,సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# ప్లాట్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**తూప్రాన్ పేటలో బాధితుల ఆందోళన**




ప్రజాపక్షం/చౌటుప్పల్ : కష్టపడ్డ సొమ్ముతో కొనుగోలు చేసిన ప్లాట్లను అన్యాయంగా ఆక్రమించారని ఆరోపిస్తూ బాధితులు ఆందోళన చేశారు. చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలో సర్వే నెం 21,22,33 లో సుమారు 43 ఎకరాల భూమిని కొంతమంది కలిసి భూమి కొనుగోలు చేసి 23 ఏళ్ల కిందట గ్రీన్ సిటీ వెంచర్ పేరుతో ప్లాట్లుగా చేశారు. ఇందులో సుమారు 110 మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. ఈ ప్లాట్లను వెంచర్ చేసిన యజమానుల్లో ఒకరైన అంబికా అగర్బత్తి యజమాని ప్రసాద్ ప్లాట్ల హద్దురాళ్లను తొలగించి ఆక్రమించారని బాధితులు ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గతంలో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రభుత్వ స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# సరిహద్దు చెక్ పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తం



ప్రజాపక్షం/కోదాడః రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ సూచించారు. ఆదివారం మండలంలోని రామాపురం క్రాస్‌రోడ్డు, అనంతగిరి మండలం శాంతినగర్ చెక్‌పోస్టులను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుండి మద్యం, డబ్బు అక్రమంగా రవాణా కాకుండా ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలన్నారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఎటువంటి వ్యాపారాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. తనిఖీ బృందాల నిరంతర నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలేరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మున్సిపాలిటీలోని నాలుగో వార్డు సుభాష్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు ఆదివారం ఆలేరు పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో మహాలక్ష్మి రైస్ మిల్ నుండి శివాలయం వరకు ఉన్న మోరి కాలువలను పరిశీలించి సందర్భంగా మాట్లాడుతూ మురికి కాలువలు చిత్రావస్తు చేరాయని పూడిక సరిగా తీగ పోవడం వలన కాలువలోని నీరు ఇళ్లలోకి వచ్చే పరిస్థితులు దాపరిచాయని కాలనీవాసులు పలువురు వాపోయారని తెలిపారు గత 20 30 సంవత్సరాలుగా నిర్మించిన మురుగు కాలువలు కూలిపోవడం వలన నీరు ప్రవహించలేని పరిస్థితి వచ్చాయని ఆయిల్ మిల్ దగ్గర మురికి కాలువ నిర్మించినప్పటికీ మిగతా కాలువలతో లెవల్ పరిశీలన చేయకపోవడం వలన ప్రధాన కాలువలుగా ఉన్న కాలువల చుట్టూ ఉన్నటువంటి మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయిందని కాలనీవాసులు దుర్వాసన వస్తుందని తెలిపారు దోమలు విపరీతంగా పెరిగి ఆరోగ్య సమస్యలతో అవస్థలు పడుతున్నట్లు పేర్కొన్నారు మున్సిపల్ పాలకవర్గం తమ అంతర్గత కుమ్ములాటలు రియల్ ఎస్టేట్ పంచాయతీలు తప్ప ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారని అన్నారు మహాలక్ష్మి రైస్ మిల్ నుండి శివాల వరకు ఉన్న మురికి కాలువను యుద్ధ ప్రాతిపదికన అండర్ గ్రౌండ్ డ్రైనేజీగా నిర్మించాలని పాలకవర్గం సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని జిల్లా కలెక్టర్కు స్పందించి ఇక్కడికి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ తాళ్లపల్లి గణేష్ నాగరాజు కృష్ణ నాగరాజు గణేష్ కృష్ణ నాగరాజు కుమార్ శివ వినోద్ చింటూ నర్సింలు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



**ప్రజాపక్షం/ హాలియా:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్య సమస్యలు దరిచేరమని హాలియా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. హాలియా డిగ్రీ కళాశాల విద్యార్థులు హాలియా మున్సిపాలిటీ లోని ఒకటవ వార్డు ఇబ్రహీంపేటలో వారం రోజులు ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించిన సంగతి విధితమే. దీనిలో భాగంగా రెండో రోజు ఆదివారం గ్రామంలోని రామాలయం, కోట మైసమ్మ ఆలయం పరిసర ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ జాతీయ సేవ పథకంలో చేపడుతున్న సమాజసేవ కార్యక్రమాలు నలుగురికి ఆదర్శంగా ఉండేలా చేయాలని విద్యార్థులకు ఆయన సూచించారు.

## పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఉపాధ్యక్షుడిగా శెట్టిపల్లి అశోక్



**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** నల్లగొండ జిల్లా కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల జిల్లా సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడిగా శాలిగౌరారం మండలం,శాలిలింగోటం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న శెట్టిపల్లి అశోక్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా కమిటీ సభ్యునిగా బండమీది గూడెం పంచాయతీ కార్యదర్శి సయ్యద్ జాన్‌ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తామని,తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డికి శుభాకాంక్షలు




**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్‌గా పటేల్ రమేష్‌రెడ్డి నియామకంతో సూర్యాపేటలో ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రమేష్‌రెడ్డి నివాసంకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి పెద్ద ఎత్తున శాలువాలతో, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు రోజు రోజుకు పెరుగుతాయే తప్ప తగ్గవని కార్యకర్తలు చెబుతున్నారు. ఇంతకాలం రెండు వర్గాల్లో ఉన్న సందిగ్ధానికి తెరపడనున్నదని కార్యకర్తలు చెబుతున్నారు.

# వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/శాలిగౌరారం :** స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసే వైద్య ఆరోగ్య క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్ యర్ర శంభులింగా రెడ్డి కోరారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నల్లగొండలోని ఐకాన్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం శాలిగౌరారంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా చైర్ పర్సన్ యర్ర శంభులింగారెడ్డి,
హాస్పిటల్ ఎండి ఎం.ప్రదీప్ కుమార్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు పట్టణాలలోని హాస్పిటళ్లకు ఆర్థిక భారంతో వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో హాస్పిటల్ వారే ఇక్కడి వచ్చి వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడంలో ముందుందన్నారు.ఈ వైద్య శిభిరంలో గుండె, మెదడు, నరాలు, వెన్నుముఖ, గ్యాస్ట్ర, యూరో, ఆర్థో డాక్టర్లు పాల్గొని సంబంధిత పరీక్షలు చేసి మందులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు శశాంక్ కోడే , కర్నవి శంకర్ , సాయి మౌనిక చెరుకూరి, వై.శశీంధ్ర , బచ్చు రాజేంద్రప్రసాద్ , మహేష్ వేమవరపు , పవన్ కుమార్ , అశోక్ గౌడ్ , జనరల్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి , పిఆర్ఓ వెంకన్న , నాగరాజు గౌడ్, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగ శ్రీనివాసులు , బచ్చు ఆంజనేయులు, గుండ్ల రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాఠశాల కట్టాలని తల్లిదండ్రుల విన్నపం



**ప్రజాపక్షం/మాడుగుల పల్లి:** మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో ఒకే గదిలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు పిల్లలకు చదువు చెప్పుతున్నారు పిల్లల తల్లిదండ్రులు ఆదివారం బొమ్మకల్లు గ్రామం పాఠశాల ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ బొమ్మకల్లు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి 23 లక్షల మంజూరై గత ఆరు నెలలు అవుతుంది కానీ నిర్మాణం చేయడం లేదు పిల్లలకు చదువు చెప్పడానికి ఒకే గదిలో చదువు చెప్పడంతో పిల్లలకు చాలా ఇబ్బంది అవుతున్నా కూడా ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం పలుమార్లు ప్రజా ప్రతినిధులు అధికారులకు తెలియజేసిన కూడా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోని మా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నూతన భవనంను నిర్మించాలన్నారు. ఈ నిర్మాణానికి కొంతమంది సహకారంతో 23 లక్షలు మంజూరు అయినప్పటికీ కాంట్రాక్టర్ మీరు ఎందుకు కట్టడం లేదని అడిగితే అధికార పార్టీ నాయకులు మాకు శంకుస్థాపన చేయడానికి టైం ఇవ్వడం లేదని చెప్తున్నారు అని అన్నారు. ఏది ఏమైనప్పటికీ మా గ్రామంలో తక్షణమే పాఠశాల నిర్మించాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము కళ్యాణి,సర్దార్ సైదమ్మ,మాజీ వార్డ్ మెంబర్ కొమ్ము రజిని,కేశవ,లక్ష్మి, సైదమ్మ,సునీత,కతోజు జయమ్మ ,బొమ్మకంటి సైదమ్మ, రెడ్డిపాక కరుణమ్మ,బొమ్మకంటి సరిత,తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో డస్ట్ బ్లోయర్‌లు తొలగించాలి




**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలం శెట్టిపాలెం గ్రామంలోని ఆదిత్య రైస్ మిల్లులో డస్ట్ బ్లోయర్లు తొలగించాలని ఆర్టిఐ పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నారబత్తుల అనంత చారి కాలుష్య నివారణ బోర్డు నల్లగొండ జిల్లా కార్యాలయంలో దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో ఆదిత్య రైస్ మిల్లు నుండి వెలువడే కాలుష్యం వల్ల రహదారిపై ప్రయాణం చేస్తున్న వాహనదారుల కళ్ళలో దుమ్ము దూళి పడి ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. దాంతోపాటు శెట్టిపాలెం గ్రామంలోని ప్రజలు ఆదిత్య రైస్ మిల్ పక్కనే ఉన్న అనాథాశ్రమంలోని పిల్లలు ఈ కాలుష్యానికి గురై అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. ఈ రైస్ మిల్లు వల్ల కాలుష్య బారిన పడి ఇప్పటికే వివిధ అనారోగ్య కారణాలవల్ల హస్పటల్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉన్నదన్న విషయాన్ని వెల్లడించారు. ఆదిత్య రైస్ మిల్లు యాజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకొని రైస్ మిల్లులో నుండి వెలువడే కాలుష్యం దుమ్ము తదితర పర్యావరణానికి విఘాతం కలిగించే వ్యర్థ పదార్థాలు బయటికి వెలువడకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## పది పరీక్షలకు అంతా సిద్ధం

**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18న ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు చిట్యాల మండలంలో అధికారులు అంతా సిద్ధం చేశారు. మండలంలోని 11 ప్రభుత్వ, 7 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 480 మంది బాలబాలికలు పరీక్షలు రాయనున్నారు. ఇందులో అధికంగా 267 మంది బాలురు ఉండగా 203 మంది బాలికలున్నారు. ఏపూర్, చిన్నకాపర్తి, చిట్యాల, ఎలికట్టె, గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి, ఉరుమడ్ల, వనిపాకల, వట్టిమర్తి, వెలిమినేడు గ్రామాలలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన బాలురు 177, బాలికలు 119 మొత్తం 296 మంది పరీక్షలు రాయనుండగా, చిట్యాల, ఉరుమడ్ల గ్రామాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బాలురు 90, బాలికలు 84 మొత్తం 174 మంది పరీక్షలలో రాయనున్నారు. ఇందుకు గాను చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రీన్ గ్రోవ్ స్కూల్, న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రానికి 160 మంది విద్యార్థులను కేటాయించారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెంట్, ఒక డిపార్ట్‌మెంట్ల్ అధికారి ఉండగా మూడు కేంద్రాలకు కలిపి 29 మంది ఇన్విజిలేటర్లు పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం జరుగకుండా ఏర్పాట్లు చేయనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రతి సెంటర్‌లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేబడేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



## ప్రమాదకరంగా మారిన బావులు



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం గాగిలాపురం మూర్పునూతల గ్రామాలకు వెళ్ళే దారులలో మూల మలుపుల వద్ద ప్రమాదకరంగా బావులు ఉండడంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. మూల మలుపుల వద్ద ప్రమాదకరంగా మారిన బావుల వలన వాహనదారులు, ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. మండల పరిధిలోని చిత్రియాల, గాగిలాపురం, మూడుదండ్ల, మూర్పునూతల గ్రామాలకు వెళ్లే దారులలో రోడ్డు పక్కనే బావులు ఉండడం వలన ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని, మరి రాత్రి సమయాలలో బిక్కుబిక్కు మంటూ ప్రయాణాలను కొనసాగించాల్సి వస్తుందని అన్నారు. మూల మలుపుల వద్ద ఎటువంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో అనేక సార్లు ప్రమాదాలు జరిగాయని తక్షణమే అధికారులు స్పందించి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, వాహన దారులు కోరుతున్నారు.

## శ్రీసీతారామాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని గూడూరు సీతారామాంజనేయ స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్టను ఈనెల 18, 19, 20 తేదీల్లో నిర్వహించనున్నటు ఆలయ కమిటీ చైర్మన్ దైద సంజీవరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సోమవారం గణపతి కీర్తి, ధ్వజ, విగ్రహ, యంత్ర ప్రతిష్ట, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, అఖండ స్థాపన, అగ్ని మధనం, మండపరాధన, వేద పండితులు ఇస్కిల్ల ఆనందశర్మ నిర్వహిస్తారన్నారు. మంగళవారం విగ్రహాల ప్రతిష్ట, ఊరేగింపు, రామతారక మూలమంత్ర హోమాలు నిర్వహించబడుతాయన్నారు. బుధవారం విఘ్నేశ్వర పూజ, విగ్రహ ప్రాణప్రతిష్ట, కళాన్యాసం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు రోజులపాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడే ఆలయ ప్రతిష్ట కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు దైద సంజీవరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



ప్రజాపక్షం/ సూర్యాపేటటౌన్‌: మండలంలోని మండలంలోని, ఎండపల్లి, పిల్లలమర్రి, బాలెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 500 మంది పదవతరగతి విద్యార్థులకు ఆదివారం అభిన ఛారిటుబల్ ట్రస్ట్ దాత జవ్వాజి స్వప్న కిషోర్ పరీక్షా ఫ్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య ప్రగతికి మూలస్తంభం అయిన యువ అభ్యాసకులకు పరీక్షా సామాగ్రిని అందించడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్తుకై ఒక చిన్న ఈ చిరు ప్రయత్నంలో భాగంగా సహాయం చేసినట్లు తెలిపారు.

# కిడ్జ్ ప్లేస్కూల్ వార్షికోత్సవ వేడుకలు




ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: జిల్లా కేంద్రంలోని విద్యానగర్ నందు గల కిడ్జ్ ప్లే స్కూల్ రెండవ వార్షికోత్సవ వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, ప్రత్యేక వేషాదారణలతో అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఉజ్జ్వల్ మాట్లాడుతూ జి చానల్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా చిన్నారుల కోసం తమ పాఠశాలలో పిల్లలకు ప్లే వే మెథడ్‌లో బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో లిమిటెడ్ సంఖ్యలో అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఉమ్మడి రేషన్ కార్డులతో నష్టం

ప్రజాపక్షం/గుండాల; కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అభయ హస్తం ఆరు గ్యారంటీలలో భాగంగా అమలు చేస్తున్న గ్యారంటీలలో ఉమ్మడి రేషన్ కార్డు కలిగిన వారు నష్టపోతున్నామని లబ్దిదారులు వాపోతున్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు ముగ్గురు ఫ్యామిలితో వేరు వేరుగా ఉంటూ వారి తల్లితండ్రులు వేరు ఉంటున్నప్పటికి ఒక రేషన్ కార్డుపై ఒకరికి మాత్రమే ఆరు గ్యారంటీలు అందుతాయని అధికారులు చెబుతున్నారని తల్లితండ్రులు వేరే ఉన్న ఏ కుటుంబంలో వారి పేర్లు ఉన్నాయో ఆ కుటుంబాలకు ఆరు గ్యారంటీలు ఎంపిక కాక ఆందోళన చెందుతున్నారు. ఆరు గ్యారంటీలకు రేషన్ కార్డు ప్రామాణికం కావున ఉమ్మడి రేషన్ కార్డుల ఉండి వేరు వేరుగా ఉంటున్న వారికి ఆరు గ్యారంటీలలో నష్టపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు

# పదవతరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: ఈ నెల 18 నుండి ప్రారంభంకానున్న పదవతరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని మండల విద్యాధికారి భూక్యా సైదానాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.పట్టణంలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వివిఎం హైస్కూల్, కిష్టవేణి హై స్కూల్‌లలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ మూడు పరీక్షా కేంద్రాలలో 660 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.30 మంది ఇన్విజిలేటర్లను మూడు పరీక్షా కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి ఇన్విజిలేటర్లతో సహా ఎవరికి సెల్‌ఫోన్ అనుమతి లేదన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, వేసవి దృష్ట్యా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని,పదవతరగతి పరీక్షలు ప్రారంభమైన సమయం నుండి ముగిసే వరకు పట్టణంలో జిరాక్స్ సెంటర్లన్ని మూసివేయబడి ఉంటాయని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ప్రైవేట పాఠశాలల యజమాన్యాలు హాల్‌టికెట్లు నిరాకరించినట్లయితే విద్యార్థులు వెబ్‌సెట్ నుండి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షక హాజరు కావచ్చని తెలిపారు.

# సాధనతో ఏదైన సాధ్యం




ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: సాధనతోనే ఏదైనా సాధించవచ్చని ఎన్జీవోఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాస రాంకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం అక్షర పౌండేషన్ ఆధ్వర్యంలో సుధాకర్ పివిసి ప్రొడక్ట్ ప్రైయివేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు, పెన్నులు, ఇతర సామాగ్రిని అందజేసి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని, సాధనతోనే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈనాటి సమాజంలో విద్య, వైద్య రంగాలకు చాల ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర పౌండేషన్ అధ్యక్షులు ఉప్పు నాగయ్య, బత్తుల దామోదర్‌రెడ్డి, రుద్రంగి కాళిదాసు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్స్ శమంతక మణి, పుండరిక చారి, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, కృష్ణయ్య, ఎవిఎం ప్రిన్సిపాల్ పాతిమా, నరాల తిరుమలరెడ్డి, బత్తుల ఉపేందర్, ముత్తయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బత్తాయి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం/నల్లగొండ: కష్టకాలంలో బత్తాయి సాగు చేస్తున్న రైతుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఉద్యానవన, పట్టు పరిశ్రమ జిల్లా అధికారి సంగీత లక్ష్మి అన్నారు. నల్లగొండ పట్టణంలోని ఎస్‌బిఆర్ గార్డెన్‌లో బత్తాయి రైతుల సమస్యల పరిష్కారానికై రాష్ట్రస్థాయి బత్తాయి రైతుల సదస్సు ఆదివారం నిర్వహించారు.ఈ సదస్సుకు ఆమె పాల్గొని మాట్లాడుతూ రైతుల కోరిక మేరకు 2 లక్షల బత్తాయి నాణ్యమైన మొక్కలు, పనిముట్లు ప్రభుత్వ రాయితీతో అందించేందుకు ప్రభుత్వానికి నివేదికను అందిస్తామని అన్నారు. రైతుల అవసరాల కోసం క్రస్టర్ల డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద దేశవ్యాప్తంగా ఒకే జిల్లా ఒకే క్రాపు కింద బత్తాయి, నిమ్మ ఉందని ఇప్పటివరకు జిల్లాలో సాగవుతున్న పండ్ల తోటల వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక ద్వారా పంపిస్తున్నామని తెలిపారు. ఆచార్య కొండా లక్ష్మణ్ తెలంగాణ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు టి.సురేష్ రెడ్డి, నాటి ప్రభుత్వం డ్రిప్పు ఇరిగేషన్ , ఉద్యానవన సంబంధిత పనిముట్లు సబ్సిడీతో ఇచ్చేవారని, నేడు ఆ పరిస్థితి కనిపించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా జిల్లాలో బత్తాయి రైతులకు నాణ్యమైన నర్సరీలో మొక్కలు అందుబాటులో ఉంచడంతో పాటు 50శాతం రాయితీతో పనిముట్లు ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, గురుకుల హాస్టళ్లు ,అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే పండ్లలో బత్తాయి పండ్లను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్‌లు



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల కేంద్రంలోని పాల శీతలికరణ కేంద్రంలో శనివారం మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో మండల పరిధిలోని కొంత మంది బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. జానారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ సీట్లు సాధిస్తుందని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఐక్యతతో ముందుకు పోవాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్‌లు లలిత భీం సింగ్, మైనంపాటి వెంకట్‌రెడ్డి, ఎదుళ్ల కళమ్మ దామోదర్‌రెడ్డి, అనిత రాములునాయక్, అరుణ శక్రునాయక్, కైకా బద్దునాయక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, టిపిసిసి సభ్యుడు డా. వేణుదర్‌రెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఎ. సిరాజ్ ఖాన్, మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, మండల నాయకుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్,లక్కిదాస్, జగన్‌నాయక్, రవినాయక్, లాలునాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచశాంతికి పాలకులు కృషి చేయాలి



ప్రజాపక్షం/సూర్యాపేట: దేశాల మధ్య సోదరభావం నెలకొల్పి ప్రపంచశాంతికి పాలకులు కృషి చేయాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ( ఏఐపిఎస్‌వో) రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతసామరస్యాన్ని నెలకొల్పి రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పాటుపడాలని తెలిపారు.ప్రపంచంలో ఘర్షణకు తావులేని యుద్ధ రహిత సమాజం కొరకు శాంతికాముకులు మేధావులు, అభ్యుదయవాదులు అందరూ కృషి చేయాలని, ఇటీవల పరిణామాలు చూస్తుంటే తూట్లు పొడిచే విధంగా పాలకులు వ్యవహరించడం బాధాకరమని ఆక్షేపించారు. రెండవ ప్రపంచ యుద్ధం,మూడవ ప్రపంచ యుద్ధం సంభవించలేదని కానీ కొన్ని అగ్రరాజ్యాలు ఉక్రెయిన్ లాంటి దేశం రష్యా దాడి చేయడం చూస్తుంటే ప్రపంచశాంతికి విఘాతం కలుగుతుందని దేశాల మధ్య ఘర్షణ, యుద్ధ వాతావారణం సంభవించకుండా ప్రపంచ శాంతికి ఐక్యరాజ్య సమితి కృషి సల్పాలని కోరారు. చట్టసభ విలువలను ప్రతి ఒక్కరు కాపాడాలని ఆ దిశగా చైతన్యవంత సమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. 75 సంవత్సరాల భారతావనిలో ఎన్నికల్లో డబ్బులు ప్రాధాన్యత పెరిగే విధంగా ఎన్నికల్లో పోటీచేసే నాయకులు వ్యవహరిస్తున్నారని ప్రజాస్వామ్యంలో ఓటుకు నోట్లు తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమైన ప్రక్రియని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. రజాకార్ల నియంతలకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో స్వాతంత్ర సమరయోధులు కామ్రేడ్ ధర్మభిక్షం, బి.ఎన్.రెడ్డి, రావి నారాయణరెడ్డి,మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, ఎందరో మహానీయులు యువకులను, విద్యావంతులను చైతన్యవంతులను చేసి చట్టసభల్లో విలువలు కాపాడారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తొగిటి మురళీ,బొమ్మగాని శ్రీనివాస్, అనంతుల మల్లీశ్వరీ, బూర వెంకటేశ్వర్లు,పెంద్రా కృష్ణ, వాడపల్లి గోపి పాల్గొన్నారు.

# వైభవంగా జలబిందెల గ్రామోత్సవం



ప్రజాపక్షం/కోదాడ: పట్టణంలోని శ్రీ కోదండరామాలయం పునర్నిర్మితమై పలు దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం ప్రారంభమైంది. రెండవరోజు ఆదివారం సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండ రాముడు అన్నపూర్ణ సమేత బోలా లింగేశ్వర స్వామి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ, శ్రీ వెంకటేశ్వరస్వామి,శ్రీ కృష్ణుడు తదితర దేవతామూర్తుల విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని నాభిశిల బొడ్రాయి నుండి మహిళా భక్తులు నూతన బిందెలతో జలాన్ని తీసుకుని శోభాయాత్రగా రామ్మూర్తినగర్‌లోని యాగశాల వద్ద దేవతామూర్తుల విగ్రహాలకు జలదివాసం కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితులు బొర్ర వాసుదేవాచార్యుల ఆధ్వర్యంలో పుణ్యాహవాచనం, రక్షాబంధన్, అగ్నిమధనం, అగ్నిప్రతిష్టపన, జలాధిహోసనం కార్యక్రమాలను నిర్వహించారు. యాగశాలలో ఏర్పాటు చేసిన హోమగుండాల వద్ద 200కు పైగా జంటలు యాగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రతిష్ఠ చేయబోయే విగ్రహాలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరై జలాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా,నాగుబండి రంగనాథ్, నందగోపాల్, అరవింద్, ప్రతిష్ట నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎంపిపి గుత్తా ఉమాదేవిపై అవిశ్వాసం

**ఎంపీటీసీలకు నోటీసులు జారీ చేసిన ఆర్డీవో శేఖర్ రెడ్డి**

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలం ఎంపీపీ గుత్తా ఉమాదేవి పై ఏప్రిల్ 1వ తేదీన అవిశ్వాస తీర్మానం పెట్టడానికి చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశామని మండల పరిషత్ అధికారి ప్రమోద్ తెలిపారు. 28.07.2023 రోజున ఎంపీపీ గుత్తా ఉమాదేవి పై బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు అవిశ్వాసం పెడితే ఎంపీపీ గుత్తా ఉమాదేవి హైకోర్టు నుంచి స్టే తెచ్చుకోవడంతో అవిశ్వాసం ఆగిపోయింది. ప్రస్తుతం హైకోర్టు స్టే కొట్టి వేయడంతో ఏప్రిల్ 1వ తేదీన అవిశ్వాసం ప్రవేశపెడుతున్నామని ఎంపీటీసీలకు నోటీసులు పంపించారు. బిఆర్ఎస్ పార్టీకు 9 మంది ఎంపీటీసీలు, సిపిఎం పార్టీ నుండి ఇద్దరు, సిపిఐ పార్టీ నుండి ఒక ఎంపీటీసీ ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీలో గెలిచి ఎంపీపీ అయిన గుత్తా ఉమాదేవి బై ఎలక్షన్ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బిఆర్ఎస్ ఎంపీటీసీలు ఎంపీపీ గుత్తా ఉమాదేవి పై అవిశ్వాసం పెట్టనున్నారు.

## సాయికిరణ్ జ్ఞాపకార్థం బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** గత నాలుగు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన వెలువర్తి సాయికిరణ్ జ్ఞాపకార్థం ఆదివారం మండలంలోని రాయగిరి సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో 50 కిలోల బియ్యం, పండ్ల పంపిణి కార్యక్రమం సోదరుడు ధర్మ సమజ్ పార్టీ జిల్లా కమిటి సభ్యుడు వెలువర్తి శ్రీకాంత్ మహారాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగ ఈ సంవత్సరం వృద్ధాశ్రమంలో బియ్యం పంపిణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లక్ష్మమ్మ, మదు, రాంబాబు, శివశంకర్, వృద్ధాశ్రమ నిర్వహకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో కెసిఆర్ ఫంక్షన్ హాల్‌లో 19992000 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేసి షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో గంగరాజుల రామకృష్ణ రాజు, అబ్దుల్, కృష్ణ, రమేష్, విజయ్, రాజు, కాటమయ్య, పాష, ఉమా దయాకర్, రాని, ఉమారాణి, స్రవంతి, మహేశ్వరి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య 179 మందికి ప్లాట్లు ఇచ్చిన సందర్భంగా గ్రామ ప్లాట్ల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వారి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాటూరి కృష్ణమూర్తి, అడ్వకేట్ భీమగాని హరిబాబు, నాయకులు కుమార్, భీమగాని శ్రీనివాస్, మధు, జానీ, మాజీ సర్పంచ్ తండా మైసయ్య, నరసయ్య పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ చైర్మన్‌ను కలిసిన నాయకులు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన డాక్టర్ బెల్లయ్య నాయక్‌ను ఆదివారము కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ రాముల నాయక్, బీబీనగర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవ రాజేందర్ నాయక్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్, భువనగిరి మండల అధ్యక్షులు రమేష్ నాయక్, జనగాం జిల్లా అధ్యక్షులు సుమన్ నాయక్, భువనగిరి జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్‌లు ఆదివారం బెల్లయ్య నాయక్ నివాసంలో కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య



మంత్రి గిరిజనులకు రాష్ట్రంలోనే ప్రముఖ స్థానం కల్పించాలని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## శాస్త్రోక్తంగా వెంకటేశ్వరస్వామి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండల పరిధిలో కనుముకుల గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతి సమేత స్వామి 21వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం 108 కళశాలతో శాస్త్రోక్తంగా శ్రీవారికి భక్తిశ్రద్ధలతో క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. జడ్పీటిసి కోట పుష్పలతా మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కర్తలచే పూజా తంతులను చేశారు. అనంతరం తిరువీధి ఉత్సవాన్ని చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నిర్మాణ కర్త కోట మల్లారెడ్డి, భోగ చంద్రశేఖర్ శైలజ, మంగళపల్లి రాజా రమేష్



శ్యామల, గంగపురం వెంకటేష్ శమంత నూకం శ్రీశైలం శ్రావ్య, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల ఏర్పాటు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** పదవ తరగతి 202324 సంవత్సరం వార్షిక పరీక్షలు నేటి నుండి ఈ నెల 30 వరకు జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి ఎన్.నాగవర్ధన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీబీనగర్ కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ స్కూల్ మాంటెస్సోరి లిటిల్ బర్డ్స్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పరీక్షా సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పరీక్షలకు మొత్తం 764 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరవుతున్నట్లు పరీక్షల సమయము 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ప్రభుత్వం ఐదు నిమిషాలు ఆలస్యం వచ్చినా అనుమతించబడినట్లు తెలిపారు.

## శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి వారాల వెంకట్ రెడ్డి విరాళం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలో శివాజీ యూత్ అధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేయబోతున్న శివాజీ విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమానికి పివిఆర్ రియల్ ఎస్టేట్, డాక్యుమెంట్ రైటర్స్ ప్రో॥ వారాల వెంకట్ రెడ్డి రూ.50,116, విజ్ఞాన్ ఐఐటి, నీట్ ఇన్స్టిట్యూషన్ చైర్మెన్ మేడే రాజశేఖర్ రూ.10,116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, యూత్ సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, మల్గ క్రాంతి, లోడి నిఖిల్, తొండల అనిల్, లోడి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో కోతుల పట్టివేత



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** గత కొన్ని సంవత్సరాలుగా తుర్కపల్లి మండలకేంద్రాన్ని పట్టి పీడిస్తున్న కోతుల సమస్య ఓకొలిక్కి రానుంది. కోతుల బెడదతో ప్రజలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఇన్ని రోజులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులు, మరెందరికో గాయాలు, ప్రమాదాలు మిగిలిచ్చిన కోతులసమస్యను గ్రామ ప్రజలు సీఎం సీపీఆర్వో బోరెడ్డి అయోధ్యరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎలాగైనా శాశ్వత పరిష్కారం చూపాలని వేడుకొన్నారు. వెంటనే అయోధ్యరెడ్డి స్పందిస్తూ తుర్కపల్లి గ్రామవాసిగా తాను కోతుల విధ్వంసాన్ని కళ్లారా చూసినవాన్నే అని వెంటనే రక్షణ చర్యలుగా తాను చొరవ చూపి కోతులను పట్టి అడవుల్లో వదళాలని చెప్పి అట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఇన్ని రోజులకు తమ సమస్య పరిష్కారం అందుతుందని గ్రామస్థులు, వ్యాపారస్తులు ప్రతిఒక్కరు హర్షం వ్యక్తం చేస్తు,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి జిల్లా ఎస్‌సి మోర్చా అధ్యక్షుడి నియామకం

**ప్రజాపక్షం/భువనగిరి :** యాదాద్రి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బుగ్గ దేవేందర్‌ను ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలు సాల్వతో సత్కరించి సన్మానం చేశారు.

## రాష్ట్ర ఎస్‌టి కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేత



**ప్రజాపక్షం/ఆలేరు :** తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్‌గా నియమితులైన తేజావత్ బిలియా నాయక్‌ని జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్ ఆలేరు మండల ఎస్టి సెల్ అధ్యక్షులు క్రాంతి నాయక్ ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాల ఎస్టి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు నవభారత్ కళాశాల విద్యార్థులు ఎంపిక



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించిన ప్రేరణ 2024 స్టేట్ లెవెల్ ఇంటర్ కాలేజ్ కామర్స్ ఫెస్ట్‌లో శ్రీ నవభారత్ డిగ్రీ, పీ.జి కాలేజీ విద్యార్థులు లొహిథ మేరి, వి.కావ్య, ఆర్.లిఖిత, వి.కావ్యలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందుకు వీరిని యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ అల్వాల్ రవి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆకుల రవి, ఓఎస్‌డి డాక్టర్ అంజిరెడ్డి ప్రశంసించారు. తమ విద్యార్థులు ఎంపికైనందుకుగాను కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ వారిని అభినందించారు.

## సాంస్కృతిక యక్షగానానికి విరాళం అందచేత



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న చిందు యక్షగాణం సాంస్కృతిక కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలు యాదవ్ రూ.5 వేల విరాళంగా అందచేశారు. యక్షగానం, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడం తనకు సంతోషమని తెలిపాడు. ఈ కార్యక్రమంలో కోట శ్రీశైలం, సిల్వేరు దుర్గయ్య, కోట బిక్షపతి, బొడ్డు బాల నరసింహ, గడ్డమీద కిష్టయ్య, కోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఫౌండేషన్ చైర్మన్



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన కోడి పెద్ద వెంకన్నయాదవ్‌పద్మ దంపతుల చిన్న కుమారుడు కోడి లింగరాజు సంధ్యారాణి వివాహా వేడుకల్లో ఆదివారం కటికం జోగయ్య ఫౌండేషన్ చైర్మన్ కటికం వేణు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి,యేడిపాల సత్యనారాయణ రెడ్డి, కోడి మల్లయ్య,ఆవుల నాగయ్య,పోలంపల్లి సైదులు,కటికం శ్రీను,చామకూరి వెంకన్న,చామకూరి సుధాకర్, మన్నెం వేణు,పాపకంటి సందీప్, నందిగామ సతీష్ పాల్గొన్నారు.